అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

- కలెక్టర్ బదావత్ సంతోష్‌కు రాఖీ కట్టిన చిన్నారులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 17 ప్రభాతవార్త: సోమవారం రక్షాబందన్‌ను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌కు చిన్నారులు కలెక్టర్ చాంబర్‌లో రాఖీలు కట్టారు. అదే విధంగా వివిధ శాఖల అధికారులకు విద్యార్థులు రాఖీలు కట్టారు. అనంతరం చిన్నారులతో కాసేపు కలెక్టర్ ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం రాఖీ పండుగ సందర్భంగా జిల్లాలోని మహిళా సోదరీమణులకు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ హృదయ పూర్వక రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్ అని కలెక్టర్ అన్నారు.మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, సాధికారిత సాధించేందుకు ప్రతి సోదరుడు, మహిళా సోదరీమణులకు చేయూతనందించేందుకు ప్రతి సోదరుడు కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఆత్మీయుల మధ్య ఐకమత్యానికి పరస్పర చిహ్నంగా రాఖీ పండుగ నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి రోహిత్ ఓపీడీ, డీఈఓ గోవిందరాజులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌కు రాఖీ కడుతున్న సోదరీమణురాలు

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

బిఎల్ఓల శిక్షణ పూర్తి చేయాలి

- ఇంటింటి పరిశీలన చేయాలి
- వీసీలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 17 ప్రభాతవార్త: ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై ముందస్తు ఏర్పాట్లలో భాగంగా బిఎల్ఓ శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, ఇంటింటి పరిశీలన చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నిజిల్లాల కలెక్టర్లతో కోరారు. శనివారం ఆయన హైద్రాబాద్ నుండి ఓటరు జాబితా సవరణ సందర్భంగా చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బిఎల్ఓల ఖాళీలు ఉన్న చోట తక్షణమే నియామకం చేపట్టాలని, ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన సందర్భంగా చేసే విధులపై శిక్షణ కార్యక్రమంలో వివరించాలన్నారు.

వీసీలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి

ప్రతి బిఎల్ఓకు ఓటరు జాబితాను అందజేసి ప్రతి గ్రామం వారిగా వారి పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే మ్యాప్‌ను సైతం ఇవ్వాలని, ఇంటి నంబర్లు, వారి పోలింగ్ కేంద్రం పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, ఆ పరిధిలో ఎంత మంది ప్రముఖ ఓటర్లు ఉన్నారనే వివరాలను సైతం బిఎల్ఓలకు అప్పగించాలని తెలిపారు. వీలైనంత త్వరగా ఓటరు జాబితా ఇంటింటి పరిశీలనను ప్రారంభించాలని అన్నారు. చనిపోయిన ఓటర్ల తొలగింపు, ఓటరు జాబితాలో తప్పుల సవరణ, ఫొటో ఓటరు గుర్తింపు కార్డులలో సమస్యలను అధిగమించడం, తదితర అన్ని అంశాలను పరిశీలించు కోవాలని చెప్పారు. ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమావేశం నిర్వహించి మినిట్స్ సైతం రికార్డు చేయాలని ఆదేశించారు.అలాగే ఓటరుజాబితాపై వచ్చినఅభ్యంతరాలను పరిష్కరించాలని, వీటన్నింటిని బిఎల్ఓ యాప్ ద్వారా నిర్వహించాలని అన్నారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌కు రాష్ట్రస్థాయి నుండి అదనపు సీఈఓ లోకేష్‌కుమార్ పాల్గొనగా జిల్లా నుండి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ స్పెషల్ కలెక్టర్ మధుకర్‌రెడ్డి, ఆర్డీఓ నవీన్ హాజరయ్యారు.

విసికి హాజరైన కలెక్టర్ విజయేంద్ర బోయి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

విసికి హాజరైన కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి 17 ఆగష్టు ప్రభాతవార్త: తప్పులు లేకుండా ఎలక్టరల్ రోల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం మధ్యహ్నం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎలక్టా రోల్ అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో ఎస్.ఎస్.ఆర్ పై సమీక్ష నిర్వహించారు. ఎలక్టరల్ రోల్‌లో తప్పులు లేకుండా తయారు చేసేందుకు బి.ఎల్.ఓలు ఇంటింటికీ వెళ్లి విచారణ చేయాలని, అందుకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని సూచించారు. చనిపోయిన ఎలక్టర్లు, శిప్టింగ్ అయిన ఓటర్లను జాబితా నుండి తొలగించి కొత్త ఓటర్లను జాబితాలో చేర్చించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. బి.ఎల్. ఒ లు ఇంటింటి సర్వే రిజిస్టర్ నిర్వహిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు అప్లోడ్ చేయాలని సూచించారు. 1-1-2007 కంటే ముందు పుట్టిన యువత ఓటరు జాబితాలో పేరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కాన్ఫరెన్స్ అనంతరం తహశీల్దారు, ఆర్డీఓ తో సమావేశం నిర్వహించి ఓటరు జాబితా రూపొందించడం పై అవగాహన కల్పించారు. ఏ.ఈ.ఆర్. ఒ లు ఎలక్టరల్ రోల్ మాన్యుల్ పుస్తకాన్ని క్షుణ్ణంగా చదవాలని, అందులో ఉన్న నిబంధనలు ఆకళింపు చేసుకుంటే తమ బాధ్యతలు సులువుగా నిర్వర్తించవచ్చన్నారు. ఎలక్టర్ కు. ఓటరు కు ఉన్న తేడా ఏంటి, పార్టీ అంటే ఏంటి పోలింగ్ స్టేషన్ అంటే ఏమిటి, ఏ.ఈ.ఆర్ ఓ బాధ్యతలు ఎంటి రిటర్నింగ్ అధికారి బాధ్యతలు ఏంటి అనే వివరాలు స్పష్టంగా తెలియజేశారు. ఫారం 6 ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు, ఫారం 7 ఎవరెవరు దరఖాస్తు చేయోచ్చు, ఫారం 8 ఎందుకు దరఖాస్తు చేసుకోవాలి అనే విషయాలను అవగాహన కల్పించారు. ఫోటోలు ఇలాంటివి అప్లోడ్ చేయాలి విషయాలతో పాలు ఫారం 6,7,8 లో ఉన్న అంశాలను ఒక్కొక్కటిగా విడమరచి వివరించారు. రెండు మూడు రోజుల్లో బి.ఎల్.ఒ లకు బి.ఎల్.ఒ సూపర్వైజర్లకు వారి భాధ్యతలను తెలియజేస్తూ శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి బి.ఎల్.ఒ రోజుకు ఇరవై ఇళ్ళు సందర్శించి విచారణ చేయాలని సూచించారు. బి.ఎల్.ఒ లకు ఎలక్టరల్ రోల్ తో పాటు పోలింగ్ స్టేషన్ పార్ట్ కలర్ జీరాక్స్ కాఫీ ఇవ్వాలని తెలిపారు. దరఖాస్తు ఫారంలో ఎలక్టర్ పూర్తి చిరునామా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఎలక్టరల్ రోల్ లో 20 సంవత్సరాల కాలంలో ఏదైనా ఎన్నికల్లో పోటీ చేసిన ఎలక్టర్, ఉద్యోగులు, న్యాయవాదులు, జర్నలిస్టుల పేర్లు ఎలక్టరల్ రోల్‌లో మార్క్ చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, ఆర్డీఓ పద్మావతి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్

విసికి హాజరైన కలెక్టర్ బి.యం సంతోష్

గద్వాల, ఆగష్టు 17, ప్రభాతవార్త: ఈనెల 20 నుండి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, వచ్చే జనవరి 6వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరు గుతుందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. శనివారం రోజు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి, అదనపు ఛీఫ్ ఎలక్టోరల్ అధికారి లోకేశ్ కుమార్, ఇతర ఉన్నతాది. కారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ నెల 20 నుండి నిర్వహించ బోయే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్షించి పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సంబంధిత అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈనెల 20 నుండి వచ్చే అక్టోబరు 18 వరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పక్కాగా నిర్వహించాలని, ఇంటింటా సర్వేతో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి పరిశీలించి కొత్త ఓటర్లు నమోదు, చిరునామా మార్పు, తప్పులు సవరణ వంటి పనులు చేపట్టాలన్నారు. వచ్చే అక్టోబర్ 29న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించడం. జరుగుతుందని తెలిపారు. వీటిపై సవ రణలు, అభ్యంతరాలకు నవంబరు 28 వరకు స్వీకరిస్తారని, డిసెంబరు 24 లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.వచ్చే జనవరి 6వ తేదిన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగు తుందన్నారు. ఓటరు జాబితారూపకల్పనలో ఇంటింటి సర్వే చాలా ముఖ్యమని, ఇ.ఆర్ఓ ఎఇఆర్ఓ, సూపర్వైజర్ల పర్యవేక్షణలో బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటి సర్వే చేపట్టాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి వారి సూచనలు, అభిప్రాయాలను తీసుకోవాలని అధికారులకు సూచ్చిఆరు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, ఆర్డిఓ రామచందర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నరేష్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌బియ్యం పట్టివేత : కేసు నమోదు

చిన్నచింతకుంట,ఆగష్టు 17 ప్రభాతవార్త: ఉమ్మడి మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై శేఖర్ తెలిపారు. గ్రామంలో రేషన్ బియ్యం ఉన్న కుటుంబాల వద్ద మదనపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎరుకలి రామచంద్రి గ్రామంలో తిరుగుతూ తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకునేందుకు గాను గ్రామంలో రహస్యంగా 25 బస్తాలలో సుమారు 10 క్వింటాల బియ్యాన్ని ఉంచిన సమచారం రాగా పోలీసులు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని సివిల్ సప్లై అధికారి ఆదిత్యగౌడ్ రేషన్ బియ్యాన్ని పరిశీలించగా రేషన్ బియ్యం అని ధృవపరీకరించి ఫిర్యాదు చేయగా ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గ్రామాలలో రేషన్ బియ్యం దందా యదేచ్ఛగా కొనసాగుతుంది. రేషన్ బియ్యం తరలింపుపై రెవెన్యూ, పోలీస్ అధికారులు దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పోడు భూముల పంపిణీపై సమగ్ర వివరాలు అందించాలి

- వీసీలో రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి సీతక్క

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు17 ప్రభాతవార్త: పోడు వ్యవసాయం చేసే రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా, వారి ఉపాధికి భంగం కలుగకుండా అటవీశాఖ మార్గదర్శకాలను అనుసరిస్తూ పొడు భూముల రక్షణకు కృషి చేయాలని అటవీ, పర్యావరణ, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు కొండా సురేఖ, దినసరి సీతక్కలు అధికారులను ఆదేశించారు. పోడు భూముల పంపిణీకి సంబంధించిన సమగ్ర వివరాలను అందించాలని రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కతో కలిసి శనివారం మంత్రి కొండా సురేఖ ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా జిల్లాలో ఇప్పటి వరకు పోడు భూముల పట్టాల కోసం వచ్చిన క్లెయిములు ఎన్ని, వాటిలో ఎంత మందికి ఎన్ని ఎకరాల భూములకు పట్టాలు పంపిణీ చేశారు, ఇంకా ఎన్ని ఆర్జీలు పెండింగ్‌లో ఉన్నాయి,అందుకు గల కారణాలు ఏమిటి, పట్టాలు పొందిన వారికి భూమి హద్దులు చూపించారా తదితర వివరాలను ఒక్కొ జిల్లా వారీగా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు 2 విడతలుగా రాష్ట్రంలో పోడు భూముల పట్టాల పంపిణీ జరిగినప్పటికి ఇంకను పలు చోట్ల గిరిజనుల నుంచి వినతులు వస్తున్నాయన్నారు. నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన కుటుంబాలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పోడు భూముల పట్టాల పంపిణీకి సంబంధించిన పూర్తి వివరాలను నిర్ణీత గడువు లోపు పంపించాలని సూచించారు. పోడు భూములపై సీఎంతో చర్చించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. అడువల నరికివేత వల్ల కలిగే నష్టాల గురించి అటవీ, సరిహద్దు ప్రాంతాల ప్రజలందరిలో అవగాహన పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పోడు భూముల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల పరిధిలో పొడు భూముల్లో సుదీర్ఘ కాలం పాటు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న వారిని గుర్తించి వారికి తగిన న్యాయం జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలు తీసుకొని చర్యలు తీసుకుంటామని మంత్రులకు కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి తదితరులు ఉన్నారు.

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న మంత్రి అనసూయ (సీతక్క), కొండా సురేఖ

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 17 ప్రభాతవార్త: జిల్లాలో పొడు పట్టాలు ఇచ్చిన రైతుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శనివారం రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనసూయ సీతక్క తో కలిసి జిల్లా కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు శాసన సభ్యులతో పొడు భూమి సమస్యల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పొడు పట్టాలు ఇచ్చిన రైతుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని, ఇచ్చిన పట్టా భూములకు హద్దులు చూపించాలని కలెక్టర్లను సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి జిల్లాలో 419 దరఖాస్తులు ఆమోదించి 474 ఎకరాలకు పొడు పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. పొడు పట్టాలు పొందిన రైతుల సమస్యలు ఏమైనా ఉంటే అటవీ శాఖ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, జిల్లా షెడ్యూల్డు తెగల అభివృద్ధి అధికారి సుషిత తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వనపర్తి జిల్లా కలెక్టర్

మంత్రికి నిరసన సెగ

- గద్వాలో జూపల్లి కృష్ణారావును అడ్డుకున్న సొంత పార్టీ నేతలు
- కాన్వాయ్‌ను అడ్డుకున్న మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య వర్గీయులు

మంత్రి జూపల్లి కాన్వాయిని అడ్డుకుంటున్న మాజీ జడ్పీ చైర్మన్ సరిత అనుచరులు, కాంగ్రెస్ నాయకులు

గద్వాల ప్రతినిధి, ఆగష్టు 17, ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావుకు నిరసన సెగలు తాకాయి. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాజెక్టుల పర్యటనను సొంత పార్టీ కార్యకర్తలు అడ్డుకున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కాన్వాయ్‌ను మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత వర్గీయలు అడ్డుకున్నారు. శనివారం ఉదయం గద్వాల జిల్లా కేంద్రానికి మంత్రి జూపల్లి కృష్ణారావు చేరుకొని, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నివాసానికి వెళ్లారు. మంత్రికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండలంలోని ర్యాలంపాడు రిజర్వాయర్, గుడ్డెం దొడ్డి రిజర్వాయర్, గట్టు ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించడానికి వెళుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు కాన్వాయ్‌ను గంజి రోడ్డు సమీపంలో కాంగ్రెస్ పార్టీ సరిత వర్గీయులు అడ్డుకున్నారు. మంత్రి ప్రాజెక్టుల పర్యటన సమాచారం కూడా ఇవ్వలేదని, పథకం ప్రకారం మహిళా నాయకురాలికి అవమానిస్తున్నారని సరిత వర్గీయలు ఆరోపించారు.

మరోసారి బయటపడ్డ విభేదాలు..

గద్వాల జిల్లా కాంగ్రెస్‌లో ఇరువర్గాల విభేదాలు మరోసారి బయటపడ్డాయి. శనివారం మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాజెక్టుల యాత్రలో భాగంగా ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి -మిగతా4లో..

అకృత్యం.. అమానవీయం

- కోల్‌కత్తా వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్యపై అట్టుడుకిన పాలమూరు
- నిందితులను ఉరితీయాలంటూ ఆందోళన
- ఐఎంఏ పిలుపుతో 24గంటల వైద్య సేవలు బంద్
- రోడ్లపైకి వచ్చి నినాదాలు చేస్తూ నిరసన

జడ్చర్లలో నిరసన వ్యక్తం చేస్తున్న మెడికల్ అసోసియేషన్ డాక్టర్స్, వైద్య సిబ్బంది, మెడికల్ విద్యార్థులు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 17, ప్రభాతవార్త : కోల్‌కత్తాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం..హత్య ఘటనపై పాలమూరు అట్టుడికింది. వైద్యులోకం ఏకమై బంద్ నిర్వహించింది. శనివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు మహబూబ్‌నగర్‌లో వైద్య సేవలు నిలిపివేశారు. శనివారం ఉదయం 6గంటల నుంచి ఆదివారం ఉదయం 6గంటల వరకు వైద్య సేవలను నిలిపివేస్తూ నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ చౌరస్తా నుంచి ఎస్‌వీఎస్ దవాఖానకు వరకు ర్యాలీగా వెళ్లారు. వైద్య విద్యార్థినికిపై దాడి అత్యంత అమానుషమైన చర్య అని.. అత్యంత అమానవీయమైన ఘటన పేర్కొన్నారు. అత్యవసర, ప్రాణనష్టం సేవలు మినహా అన్ని రకాల సేవలు బంద్ చేసినట్లు ఐఎంఏ ప్రకటించింది. డాక్టర్స్ ప్రొటెక్షన్ యాక్ట్ కావాలని, వైద్యం చేసే చేతులతో ప్రార్థన చేస్తున్నామని తమకు రక్షణ కల్పించాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని,అందుకు చట్టాలు మరింత కఠినంగా ఉండాలని డిమాండ్ చేశారు. ఒక మహిళా సీఎం ఉన్న రాష్ట్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల వేళ ఇలాంటి ఘటనలు జరిగితే ఇంక మహిళలకుఎక్కడ రక్షణ ఉందని ప్రశ్నించారు. -మిగతా4లో..

మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- త్వరలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- 160 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

చెక్కులు పంపిణీ చేస్తున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 17 ప్రభాతవార్త: మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ అర్బన్ మండలానికి చెందిన 160 మంది లబ్దిదారులకు ఆయన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందించారు. అంతకు ముందు ఆయన లబ్దిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇబ్బందుల్లో ఉన్నప్పటికి రైతు రుణమాఫీ పూర్తి చేసిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500లకే సిలిండర్, ఇంటి అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పాఠశాలల నిర్వహణ కోసం మహిళా సంఘాలకు బాధ్యత అప్పగించడం లాంటి ఎన్నో చారిత్రక నిర్ణయాలు ప్రభుత్వం తీసుకుందని అలాగే త్వరలో ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, ఇందిరమ్మ ఇండ్లు కూడా మహిళల పేరుతోనే వస్తాయని, ఇందిరమ్మ ఇండ్ల కింద లబ్దిదారులకు ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని, అదే ఎస్సీ, ఎస్టీలకు ఆరు లక్షల రూపాయలను ఇవ్వడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ

హిందువులపై హింసను ఆపాలి

- హిందూ దేవాలయాలకు రక్షణ కల్పించాలి
- బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ నిరసన
- పాలమూరు హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ర్యాలీ

- 4లో..

నిరసన తెలుపుతున్న హిందూ సంఘాల ఐక్యవేదిక సభ్యులు

ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి

● మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు ముంత మల్లయ్య యాదవ్

మండల మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు ముంత మల్లయ్య

వీపనగండ్ల, ఆగష్టు 17 ప్రభాతవార్త: రెండు లక్షల రుణమాఫీ అందరికీ కావడం లేదని ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని మండల రైతు బందు సమితి మాజీ అధ్యక్షులు ముంత మల్లయ్య యాదవ్, డిమాండ్ చేశారు ఆయన ఈ సందర్భంగా శనివారం నాడు విలేకరుల తో మాట్లాడుతూ మూడో విడత రుణమాఫీలో చాలామంది రైతుల పేర్లు రాలేదన్నారు. గతంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగే శ్వరరావు రేషన్ కార్డు సంబంధంలేకుండా అందరికీ రుణమాఫీ చేస్తా మని చెప్పారు, కానీ రెండు లక్షల పైన ఉన్న రైతులకి ఇప్పటివరకు రుణమాఫీ అందకపోవడంతో రైతుల ఆందోళనకు గురువుతున్నారు. ఏ నిబంధనలను పాటించకుండా ప్రతి రైతుకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు అయితే మొదటి విడ తలో ఇప్పటివరకు అర్హులు అయినటువంటి వారికి కూడా రుణమాఫీ కాలేదని రెండో విడతలో కూడా అదే పరిస్థితిని ఆయన అన్నారు. అంతేగాక వీపనగండ్ల మండలంలోని ఐఓబిలో రుణాల తీసుకునేటటువంటి రైతులకు అరవులు అయిన టువంటి వారికి రుణ మాఫీ జరగలేదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వము ఇప్పటికైనా తక్షణమే స్పందించి నిబంధనలు లేకుండా బ్యాంకులో ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రుణమాఫీ చేయకపోతే రైతులతో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

లక్ష్మీపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులకు రాఖీలు కడుతున్న విద్యార్థులు

దేవరకద్ర,ఆగస్టు 17 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం రక్షాబందన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది పాఠశాలలో రక్షాబందన్ వేడుక లను ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టి తమ సోదర భావాన్ని చాటుకొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పల్ జూనియర్ రెడ్‌క్రాస్ సమన్వయకర్త,పీఆర్‌టీయూటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అశ్వినిచంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం.బాసిద్, ఉపాధ్యాయులు ఎస్, కల్పన, చంద్రశేఖర్, విద్యావాలంటీర్ వెంకట్రాములులతో పాటు గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

తపోవన్ పాఠశాలలో రాఖీలు కట్టుకొంటున్న విద్యార్థులు

తపోవన్ పాఠశాలలో: దేవరకద్ర మండలం డోకూర్ సమీపంలోని తపోవన్ ఉన్నత పాఠశాలలో శని వారం ఆర్ఎస్ఎస్ అధ్వర్యంలో రక్షాబందన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది పాఠ శాలలో రక్షాబందన్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టి తమ సోదర భావాన్ని చాటుకొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పల్ వర్కుటి నిరంజన్‌రెడ్డి,ఉపాధ్యాయులు చంద్రయ్య,నరసింహ్ములు, అమీర్, అనురాధ, సబిహా,పావని, అపర్ణ, ఉమా, కళ్యాణి, స్వాతి, స్వప్న, శిరీష, భార్గవి,గౌతమి,కరిష్మా,కనీక,మౌనితలతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు కుడి ఎడమ అలుగులకు శాశ్వత పరిష్కారం చేయండి

పరిశీలిస్తున్న ఏఈ మాజీ సర్పంచ్

పెబ్బేరు ఆగష్టు 17 ప్రభాతవార్త: పెబ్బేరు మండలం పరిధిలోని సూగూరు గ్రామంలో రైతుల జీవ నా ధారం అయినా నల్లచెరువు కుడి ఎడమ అలుగులు గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వం సం చేయడంతో అట్టి విషయాన్ని కొత్త సూగూరు గ్రామ రైతులు ప్రజలు గ్రామ మాజీ సర్పంచ్ జూదం వెంకటేష్ దృష్టికి తీసుకురావడంతో వారు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి ఘటన స్థలానికి వెళ్లి చెరువులో నీరు అధికంగా ఉన్నందున శాశ్వత పరిష్కారం చేయడం విలు కానందున రైతుల సహకారంతో తాత్కాలిక పరిష్కారం చేయడం జరిగింది. తదనంతరం ఆయ కట్టు రైతులు ప్రతి ఏటా దుండగులు ఇలాగే చేస్తూ ఉంటారు కావున ఇట్టి అలుగులకు శాశ్వత పరిష్కారం చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జూదం వెంకటేష్, ఎఈ. కిషోర్ , జెఎన్ అసిస్టెంట్ నవీన్, ముదిరాజు ప్రెసిడెంట్ పెద్ద వెంకటయ్య, సుక్క బాల స్వామి, చింతల్లయ్య, గొడుగు బాలయ్య, బాలస్వామి, గొడుగు శివన్న, ఎల్లా స్వామి, బిచ్చాన్న తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ వీవర్స్‌తో సమావేశమైన చేనేత శాఖ జేడీ

గద్వాల, ఆగష్టు17, ప్రభాతవార్త: ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ 2024-25వ సంవత్సరం ప్రవేశాల కొరకు శనివారం ఉదయం 11.00 గంటలకు జిల్లాలోని హరిత హోటల్ నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు పి. గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో హైదరాబాద్ నుండి టి.ఎస్.సి.ఓ స్పెషల్ ఆఫీసర్ రతన్ కుమార్ విచ్చేసినట్లు, గద్వాల, వనపర్తి జిల్లాలోని చేనేత సంఘ అధ్యక్షులు, మాస్టర్ వీవర్స్ హాజరయ్యారని ఆయన తెలిపారు. హైదరాబాద్ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం నందు మూడు సంవత్సరాల డిప్లొమా ఇన్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్స్‌కు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 60 సీట్లు కేటాయించినట్లు, మూడవ సంవత్సరంలో ఉద్యోగ కల్పనా నిమిత్తం కాలేజ్ క్యాంపస్ సెలక్షన్స్ కూడా జరుపనున్నట్లు ఆయన తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని, కోర్స్ లో చేసిన విద్యార్థులకు నెలకు రూ.2500/- ఉపకార వేతనం రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని, కాలేజీ ఫీజు సంవత్సరానికి రూ.4050/- రూపాయలు, వసతి సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలుపుతూ ఈ కోర్స్ పూర్తి చేసిన వారికి పలు రకాల ఉద్యోగాలకు అర్హత ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

19.6 ఫీట్లకు చేరిన కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం

దేవరకద్ర,ఆగస్టు 17 ప్రభాతవార్త: జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం శనివారం 19.6 ఫీట్లకు చేరింది.జూరాల నుండి కృష్ణాజలాలను కోయిల్‌సాగర్‌లోకి తరలింపు కొనసాగు తుంది.అలాగే ప్రాజెక్టునుండి ఆయకట్టుకు కేవలం ఎడమ కాలువల ద్వారా మాత్రం నీటిసరఫరా కూడ కొనసాగుతుంది.కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు.

దేవరకద్రలో ఆర్‌యంపీ, పియంపీల నిరసన

నిరసన తెలుపుతున్న ఆర్‌యంపీ,పియంపీలు

దేవరకద్ర,ఆగస్టు 17 ప్రభాతవార్త: దేవరకద్రలో శనివారం స్థానిక ఆర్‌యంపీ,పియంపీలు నిరసన కార్య క్రమాన్ని నిర్వహించారు.కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యా చారం,హత్యకు సరైన న్యాయం జరగాలని దేవరకద్రలో గ్రామీణ మండల వైద్యుల సంఘం అధ్వర్యం లో స్థానిక ఆర్‌యంపీ, పియంపీలు నిరసన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా తమ సేవలను నిలిపివేశారు.ఈ కార్యక్రమంలో సర్దార్,మల్లేశ్,శ్రీనివాసులు, రాజు(పురేందర్),రమేశ్, సి.నాగేశ్,అమీర్,జాఫర్,బ్రహ్మయ్య, పురేందర్, నాని,ఉపేందర్,శ్రీను,శేఖర్,రవి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల నిరసన

నివాకులర్పిస్తున్న ఆర్ఎంపీ వైద్యులు

పెబ్బేరు ఆగష్టు 17 ప్రభాతవార్త: పెబ్బేరు మండలంలో శనివారం రోజు కలకత్తాలో ట్రైనీ వైద్య విద్యార్థిని పై జరిగిన అత్యాచారం పై పెబ్బేరు మండల గ్రామీణ వైద్యులు స్థానిక సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో నిరసన చేపట్టారు విద్యార్థిని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇటు వంటి పైశాచికత్వానికి పాల్పడ్డ నిందితుడిని కఠినంగా శిక్షంచాలని వారిని 24 గంటల్లోనే ఉరితీయాలని ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు గవర్నమెంట్ తీసుకోవాలని వైద్యులకు హాస్పిటల్లో తగు భద్రతా ఏర్పాటు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాషా నాగరాజు, నారాయణ, రవి పాల్గొన్నారు.

మన్యంకొండలో శ్రావణమాసం పూజలు

- జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులు

- కొనసాగుతున్న శ్రావణమాస విశేషోత్సవ పూజలు

శీదేవిభూదేవి సమేతంగా వెంకటేశ్వరస్వామి

దేవరకద్ర,ఆగస్టు 17 ప్రభాతవార్త: మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటే శ్వరస్వామి దేవస్థానం శనివారం భక్తుల శ్రావణమాసం పూజలు కొనసా గాయి. శ్రావణమాసం రెండవ శనివారం సందర్భంగా మన్యంకొండకు భక్తులు పెద్దఎత్తున పోటెత్తారు.దీంతో మన్యం కొండలు భక్తులలో పులకించిపోయాయి.జిల్లా నలుమూలల నుండి భక్తులు స్వామి వారి దర్శనానికి తరలివచ్చారు.ఈ నెల 5 నుండి మన్యంకొండలో శ్రావణమహోత్సవ పూజలు ప్రారం భం అయ్యాయి.ప్రతి ఏడాది దేవస్తానంలో శావణమహోత్సవ పూజలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ దేవస్థానంలో శ్రావణమాసం పూజలను ఘనం గా నిర్వహిస్తున్నారు. వచ్చే నెల సెప్టెంబరు 8వరకు స్వామివారి సన్ని ధిలో ఈవిశేషోత్సవాలు జరుగనున్నా యి.దేవస్థానంలో శ్రావణమాసం పూజలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

మన్యంకొండలో దర్శనానికి బారులు తీరిన భక్తులు

స్వామి వారికి విశేషపూజలు: ఈ సందర్భంగా దేవస్థానంలో ఉదయం శ్రీలక్ష్మీనారసింహ నామార్చనపూజ, మధ్యాహ్నం విష్ణుసహస్ర నామా ర్చన,హనుమద్దాసుల వారి భజన పారాయణం, శాంతి హోమం, సాయంత్రం శ్రీవెంకటేశ్వరసహస్ర నామార్చన,శ్రీరామసహస్ర నామా ర్చన, భజనతదితర పూజా కార్య క్రమాలను నిర్వ హించారు.ఈ సంద ర్భంగా భక్తులు ముందుగా దేవస్థానం కోనేరులో పుణ్య స్నానాలు అచరించారు.అనంతరం స్వామి వారి దర్శ నానికి బారులు తీరారు.జిల్లానుండేగాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకోన్నారు. కొంతమంది తలనీలాలు సమర్పిం చారు. ప్రత మండపంలో ప్రతాలు నిర్వహించారు.దీంతో దేవ స్థానం ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది.

స్వామి వారికి అభిషేకాలు,అర్చనలు: విశేష దినోత్సవం సంద ర్భంగా మన్యంకొండలో స్వామి వారికి ప్రత్యేక అభిషే కాలు,అర్చనలు నిర్వహిం చారు.స్వామి వారిని రకరకాల పూలు, వివిధ బంగారు ఆహరణాలతో సార్వాంగ సుందరంగా అలంకిం చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధు సూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మాయ్య,పాలకమండలి సభ్యులు, పర్య వేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్, నారా యణరెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ పరిపూర్ణ భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి

●మండల విద్యాధికారి జయరాములు

తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి తల్లిదండ్రులు

పెబ్బేరు ఆగష్టు 17 ప్రభాతవార్త: పెబ్బేరు మండలంలో శనివారం ప్రధానోపాధ్యాయులు దాసరి చిన్న రాములు అధ్యక్షతన నిర్వ హించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో ఉమ్మడి మండల విద్యా ధికారి జయరాములు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్య క్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు చిన్న రాములు మాట్లా డుతూ పిటీఎం కార్యక్రమ ఉద్దేశ్యాలను వివరించారు. అనంతరం మండల విద్యాధికారి జయరాములు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు, సమాజం కృషి చేయాల న్నారు. పాఠశాలలో సమాజం భాగస్వామ్యం కావాలని, విద్యా ర్థుల తల్లిదండ్రులు ప్రతినెల ఒక్క ఆరైనా పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతి పైన, ఉపాధ్యాయుల పనితీరు పైన, పాఠశా లలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యా యులతో చర్చించాలని తెలియజేశారు. తెలుగు, ఆంగ్లంలో విద్యా ర్థులు పాఠ్యాంశాలను చక్కగా చదవారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు సంఘటనలు నమోదవుతున్నందున సందర్భాన మధ్యాహ్న భోజన సిబ్బంది మరింత జాగ్రత్తగా మెనూ ప్రకారం విద్యార్థు లకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలన్నారు. పాఠ శాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, మధ్యాహ్న భోజనం వండిన తర్వాత ఏజెన్సీలో ఒకరు ఉపాధ్యా యులో ఒకరు తప్పకుండా రుచి చూడాలని తెలియజేశారు. ఈ విషయంలో ఇరు మండలాల్లోని ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కోరత ఉన్నందున తల్లిదండ్రులు పాఠశాలకు ఒక టీచర్ను కేటాయిం చాలని కోరగా వర్క్ అడ్జెస్ట్ మెంట్‌లో తప్పకుండా ఈ పాఠశా లకు ఒక టీచర్ను ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా నేడు నిర్వహించిన పిటీఎం సమావేశ వివరాలను తెలంగాణ స్కూల్ ఎడ్యూకేషన్ ఎపిపిలో వెంటనే నమోదు చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఎఎపిసి ఛైర్పర్సన్ పార్వ తి శివసాయి,అంగన్వాడి టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలను కఠినంగా ఆమలు చేయాలి

● మహిళా జూనియర్ డాక్టర్‌పై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి

● కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

● రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి

● సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్ వెస్లీ

అమరచింత ఆగష్టు17 ప్రభాతవార్త: దేశంలో మహిళల పై జరు గుతున్న అత్యాచారాలు హత్యలకు పాల్పడిన వారి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలను అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పశ్చిమబెంగాల్ రాష్ట్ర రాజధాని కలకత్తాలో మహిళా జూనియర్ డాక్టర్ పై అత్యాచార నీకి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని మహిళా జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యా చారాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో అనేక వాగ్దానాలు చేసి అధికారం చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఎని మిది నెలలు గడుస్తున్నా ఇప్పటి వారికి అమలు చేయడం లేదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 26 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి రుణమాఫీకి 18 వేల కోట్లు మాత్రమే నిధులు విడుదల చేసిందని ఆయన అన్నారు. ఇప్పట ికైనా రైతులకు రెండు లక్షల రుణమాఫీని ఏకాకాలంలో చేసి రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే జూరాల ప్రాజెక్టు లో 11 టీఎంసీలు ఉన్న ప్రాజెక్టు బురద పేరుకుపోవడం వల్ల కేవలం ఐదు టీఎంపీలు మాత్రమే నీరు ఉంటుందని వెంటనే ప్రభుత్వం పూడిక పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలు 35 లక్షల కుటుంబాల అద్దె భవనంలో ఉన్నారది ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని అలాగే అమర చింతలో దుం పై కుంటలో అర్హులైన పేదలకు ప్లాట్లు ఇవ్వాలని ఆసర్ పెన్షన్లు పెంచాలని మహిళలకు 2500 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పై సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ గోపి బి. వెంకటేష్, ఆర్ఎన్ రమేష్, అజయ్ , బుచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌లో ప్రైవేట్ డాక్టర్ల ధర్నా

ఆత్మకూరులోని గాంధీ చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తున్న ప్రైవేటు వైద్యులు

ఆత్మకూర్ ఆగష్టు 17, ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలో శనివారం రోజు ఉమ్మడి మండలానికి చెందిన ప్రైవేట్ వైద్యులు డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు తదితరులు ధర్నా నిర్వ హించారు. పశ్చిమబెంగాల్ లో వైద్య విద్యార్థిని పై జరిగిన అమానవీర సంఘటన నిరసిస్తూ ఉమ్మడి ఆత్మకూరు అమర్ చింత మండలాలకు చెందిన వైద్యులు డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో గంటసేపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి అమానవీయ సంఘటనకు పాల్పడిన వ్యక్తులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న వైద్యులపై దాడి చేసిన వారికి కఠిన శిక్షలు పడే విధంగా చట్టాలను రూపొందించాలని వారు కోరారు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టా లని వైద్యుల పై జరుగుతున్న దాడులకు నిరసనగా సమాజంలోని ప్రతి ఒక్కరూ తమకు సంపూర్ణ మద్దతు పలకాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతకుముందుగా ఆత్మకూర్ పట్టణంలోని పారామెడికల్ కళాశాల చెందిన విద్యార్థులతో ప్రైవేట్ వైద్యులు డైరెక్టర్ సెంటర్ గృహకులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాఘవేందర్ గౌడ్ ప్రశాంత్ అనిల్ కుమార్ డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు, రాజేష్ జిల్లా అధ్యక్షులు తిలక్‌గౌడ్ శ్యామ్ రాజశేఖర్ తదితరులతో పాటుగా పలువురుపాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నేత

కాంగ్రెస్ నాయకులు రాహమతుల్లా

ఆత్మకూర్ ఆగష్టు 17, ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణానికి చెందిన వారు గత గురువారం శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మ రణం పాలు కాగా మరో అమ్మాయి ప్రాణాలతో కొట్టు మిట్టాడుతున్న విషయం వార్త పాఠకులకు విధితమే విషయం తెలుసుకున్న ఆత్మకూర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రహమతుల్లా మృతులతో పోరాడుతున్న దీక్షిత ప్రాణాలు నిలబెట్టేందుకు తన వంతు సహాయంగా 50 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేయడం విశేషం దీక్షిత శంషాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా డబ్బులు చెల్లిస్తేనే వైద్యం నిర్వహిస్తామంటూ డాక్టర్లు తేది చెప్పడంతో వ్యతిరేక పరిస్థితుల్లో దాతల సహాయాన్ని కోరగా తక్షణమే స్పందించిన ఆత్మకూరు పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రహమతుల్లా తన వంతు సహా యంగా 50 వేల రూపాయలు వైద్య కత్తులు నిమిత్తం ఆర్థిక సహాయం అందించగా పట్టణానికి చెందిన ఎం.వి. రామన్ పాఠశాల రెస్పాండెంట్ శ్రీధర్ గౌడ్ 30 వేల రూపాయలను తక్షణమే ఆర్థిక సహాయం అందజేశారు. ఎందుకు తోడుగాను పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు తమ వంతు సహాయంగా విరాళాలు అందజేసి దీక్షిత ప్రణాళిక పెట్టేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు పట్టణంలో కాంగ్రెస్ నాయకులు రహమతుల్లా 50 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం దీక్షిత ప్రణాళి నిలబెట్టేందుకు తన చేస్తున్న ప్రయాత్నాన్ని పట్ల పలువురు హర్షం ప్రకటించారు.

మృతిడి కుటుంబానికి పరామర్శ

పెబ్బేరు ఆగష్టు 17 ప్రభాతవార్త: పెబ్బేరు మండలం పెంచకల పాడు గ్రామం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్. నరసింహ్మా నాయుడు అనారోగ్యా రీత్యా బాధపడుతు నిన్న మధ్యాహ్నం మరణించిన విషయం తెలుసుకున్న పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి స్వగ్రామంలో భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇట్టి కార్య క్రమంలో మండలకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, శేఖర్ పి. అనిల్ , నరేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

నివాళులర్పించిన ట్రస్ట్ చైర్మన్ సోమనాద్రి

ఇటిక్యాల ఆగష్టు 17 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన మంద చిన్న బుడ్డన్న అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొండేరు గ్రామానికి చెందిన పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ పోతురాజు సోమనాద్రి ఆయన భౌతిక కాయానికి పూలమాలల వేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి బాధిత కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీచుపల్లి, యోహాన్, హన మంతు, పెద్ద సవరన్న, లక్ష్మన్న, బజారన్న, మంద లక్ష్మన్న, బీసన్న, తదితరులు ఉన్నారు.

భూత్పూర్‌లో బంద్ ప్రశాంతం

-బంద్‌లో పాల్గొన్న వీహెచ్‌పీ, హిందూ ఐక్య వేదిక సంఘాల సభ్యులు,పలు పార్టీల నాయకులు

భూత్పూర్ చౌరస్తాలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న హిందూ ఐక్య వేదిక సభ్యులు, పలు పార్టీ నాయకులు,కార్యకర్తలు

భూత్పూర్, ఆగష్టు17,ప్రభాతవార్త: బంగ్లాదేశ్‌లో హిందూ వులు,హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండ ిస్తూ వీహెచ్‌పీ,హిందూ ఐక్య వేదిక సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపుమేరకు శనివారం భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీతో పాటు రూరల్ పరిధిలో బంద్ ప్రశాంతంగాను,సంపూర్ణంగాను జరిగింది.వీహెచ్‌పి,హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వ హించిన బంద్‌లో పలు పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొని పట్టణంలోని జాతీయ రహదారి-44 కూడలిలో నిరసన ప్రద ర్శన నిర్వహించారు.గభారత హిందూ ఐక్యత వర్ధిల్లాలి.. అంటూ నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పి మండల అధ్యక్షుడు ప్రభులింగంతో పాటు బీజేపీ నుంచి లిక్కి హరినాథ్‌గౌడ్,పట్నం శ్రీశైలం, ఎంకంపల్లి మల్లేష్,మాతరి రాము,మండి రాముతో పాటు బీఆర్ఎస్ పార్టీ నుంచి తూము శ్రీనివాస్‌రెడ్డి,మేకల సత్య నారాయణ,గొడుగు వెంకటరాజు,మేకల గౌరయ్య,ఆకుల రాములు,మండి ఆటో వెంకటయ్య,వడ్ల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.పట్టణంలోని అమిస్తాపూర్,మండలంలోని కొత్తూర్‌లలో కూడా హిందూ ఐక్య వేదిక సభ్యులు,వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ఇటిక్యాల ఆగష్టు 17 ప్రభాతవార్త: మండల పరిధిలోని వేముల స్టేజి సమీపంలో జాతీయ రహదారిపై వెళ్తున్న ట్రాక్టర్ ను ద్విచక్ర వాహనం ఢీకొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్న లిచత రెడ్డి (24) అనే మహిళ తీవ్ర గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. కోదండ పురం పోలీసుల వివరాల మేరకు ద్విచక్ర వాహనం పై హైదరా బాద్ నుండి కర్నూల్ వైపు వెళ్తుండగా బస్సును తప్పించబోయి ముందు ఉన్న ట్రాక్టర్ ను ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని ఈ ప్రమాదంలో వాహనం పై వెనక కూర్చున్న మహిళ లిచతారెడ్డి కి తీవ్ర గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందిందని వాహ నం నడుపుతున్న తరుణ్ కుమార్ కు తీవ్ర గాయాలు తగిలినట్లు చికిత్స కోసం అంబులెన్స్ లో కర్నూల్ ఆసుపత్రికి తరలించి నట్లు అలాగే మృతదేహానికి అల్లంపూర్ ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించి కేసు నమోదు చ

జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ ఆస్పత్రులు బంద్

◆ ప్రాణాలను పోసే డాక్టర్లకు ప్రాణరక్షణ ఎక్కడ?

◆ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ భాస్కర్ ప్రభాత్

వనపర్తి టౌన్ ఆగష్టు 17 ప్రభాతవార్త: ప్రజల ప్రాణాలు కాపాడే వైద్యులకే ప్రాణ రక్షణ లేకుండా అవుతుందని, ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకొచ్చి వైద్యులకు రక్షణ కల్పించాలని డాక్టర్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ భాస్కర్ ప్రభాత్ కోరారు. ఈ సంఘటనకు నిరసన గా శనివారం నాడు వనపర్తి పట్టణంలోని ఉన్న అన్ని ప్రైవేటు ఆసుపత్రులను సర్వీస్ లను నిలిపి వేస్తున్నాం అన్ని అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుంచి సీనియర్ రెసిస్టెంట్ డాక్టర్ మనిషా వైద్యులు, వైద్య విద్యార్థులతో కలిసి నిరసన ర్యాలీ చేశారు. రాజీవ్ చౌరస్తాకు చేరుకుని కోల్‌కతా ఘటనపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.పశ్చిమ బెంగాల్ లో మహిళా డాక్టర్ పై అత్యాచారం, హత్య జరిగిన కేసులో వారం రోజులు గడుస్తున్న ఇంతవరకు ఇలాంటి పురోగతి సాధించలేదన్నారు. గురువారం రాత్రి స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కోల్‌కతాలో వైద్యులు శాంతియుతంగా నిరసన తెలుపుతుండగా దాదాపు 3 వేల మంది రౌడీలు వైద్యుల పై , జర్నలిస్టుల పై దాడి చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెస్ట్ బెంగాల్ హైకోర్టు మహిళ డాక్టర్ అత్యాచారం కేసు

రాజీవ్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న జిల్లా మెడికల్ అసోసియేషన్ డాక్టర్స్

లు సిబిఐకి అప్పగించి విచారణ చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాణాలు కాపాడే వైద్య లకే ప్రాణ రక్షణ లేకుంటే స్వేచ్ఛగా వైద్యం ఎలా చేయగలమని భయాందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సెంట్రల్ కేర్ ప్రొటెక్షన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్‌ప్రభాత్, డాక్టర్ మురళీధర్, డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ హరికృష్ణ,డాక్టర్ శరత్‌చంద్ర, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ భగవంతు, డాక్టర్‌నాగరాజు, డాక్టర్ చైతన్యగౌడ్, డాక్టర్ సక్రు నాయక్, డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ శారద, డాక్టర్ అరుణ జ్యోతి, డాక్టర్ శబరి, సీనియర్ రెసిడెంట్ డాక్టర్ మనిషా, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, వైద్య సిబ్బంది వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న మెడికల్ కాలేజీ విద్యార్థులు

వాసవీక్లబ్ అధ్యక్షులుగా రాఘవేందర్

నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బాదం రాఘవేందర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త: వాసవీక్లబ్ కల్వకుర్తి 2025 అధ్యక్షులుగా బాదం రాఘవేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వాసవీక్లబ్ భవనంలో వాసవీక్లబ్ సభ్యులు సమావేశమయ్యారు. ఈసమావేశానికి వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులుగా జూలూరు రమేష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాబోవు సంవత్సరానికి బాదం రాఘవేందర్‌ను ఏకగ్రీవంగా క్లబ్ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జూలూరి రమేష్‌బాబు మాట్లాడుతూ సామాజిక సేవలో వాసవీక్లబ్ పాత్ర ఎంతో కీలకమన్నారు.వచ్చే సంవత్సరం మరిన్ని సేవా సామాజిక సేవలు, అన్ని వర్గాల ప్రజలకు అందించాలన్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బాదం రాఘవేందర్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్,అడిషనల్ ట్రెజరర్ కల్వ హరికృష్ణ, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, క్లబ్ అధ్యక్షులు చిదిరే శ్రీనివాస్, కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి అశోక్, ఇరివెంటి రమేష్, జూలూరు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

మంత్రి జూపల్లి కృష్ణారావుకి ఘన స్వాగతం

మంత్రి జూపల్లికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి

గద్వాల ప్రతినిధి, ఆగష్టు 17 ప్రభాతవార్త: గద్వాల నియోజకవర్గంలోని ప్రాజెక్టుల పరిశీలన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుకి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి, మాజీ రాజ శేఖర్, విజయ్, జంబు రామన్ గౌడ్, సతీష్, రాముడు, మోహన్ చైర్మన్‌లు గడ్డంకృష్ణారెడ్డి, జీ.వేణుగోపాల్, పాటు ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.

జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి

ఎనుముల తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులకు అమ్మవారి జ్ఞాపికను బహుకరిస్తున్న ఆలయ ఈవో

ఇటిక్యాల ఆగష్టు 17 ప్రభాతవార్త: అల్లంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ ఈవో పురంధర్ కుమార్. ఆర్చకులు ఆనంద్ శర్మ ఘనంగా స్వాగతం పలికి వారికి ఉభయ ఆలయాలలో ప్రత్యేక పూజలు అర్చనలు చేయించారు. అనంతరం అమ్మవారి జ్ఞాపకను అందించి స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డికి ఘనంగా సన్మానం

ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కల్వకుర్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త: మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి శనివారం శ్రీశైలం వెళ్తూ కల్వకుర్తి పట్టణంలో హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు గోవిందు శ్రీనివాస్ ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఎమ్మెల్సీతో కాంగ్రెస్ నాయకులు ముచ్చటించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్, కార్యదర్శి శ్రీధర్, రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు దర్శి సాయిరాజు, గోవిందు కృష్ణయ్య, రవి తదితరులు ఉన్నారు.

భూత్పూర్ సాహితీలో చిన్నారుల రక్షాబంధన్ వేడుకలు

సాహితీ స్కూల్‌లో రాఖీ ఆకృతిలో బాలబాలికలు

భూత్పూర్,ఆగష్టు 17,ప్రభాతవార్త: సోమవారం రాఖీపౌర్ణమి సందర్భంగా భూత్పూర్ పట్టణంలోని సాహితీ కాన్సెప్ట్ స్కూల్‌లో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సెలవుల కారణంగా ముందస్తుగా శనివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బాలబాలికలు వినూత్నంగా రాఖీని తలపించే విధంగా మాడల్ నిర్మాణంగా ఏర్పడి రాఖీ పండుగ సంబు రం నిర్వహించారు.రాఖీ మాదిరిగా బాలబాలికలు రాఖీ ఆకృతిని నిర్మించి అందరిని ఆకట్టుకోవడమే కాకుండా చూపరు లను అబ్బుర పరిచారు. ఈకార్యక్రమంలో పాఠశాలప్రిన్సిపాల్ సత్యనారాయణఇతరఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు గురై 25 మేకలు మృతి

- కాపరికి తృటిలో తప్పిన ప్రమాదం - బాధిత కుటుంబానికి నేతల పరామర్శ

అచ్చంపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త: పిడుగుపాటుకు గురై మేకలు మృతి చెందగా, కాపరి తృటిలో తప్పించుకున్న సంఘటన అమ్రాబాద్ మండలం బీకే తీర్మాలాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... అమ్రాబాద్ మండలం బీకే తీర్మలాపూర్ గ్రామానికి చెందిన నల్ల శ్రీశైలం రోజు మాదిరే శనివారం తనకున్న మేకలను మేపేందుకు సమీపంలోని వ్యవసాయ క్షేతానికి వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో అనుకోకుండా ఊరములు కూడిన వర్షం రావడంతో మేకల మందను చెట్టు కిందకు తొలి, ఆయన మరో చెట్టు కిందకు వెళ్లాడు. చెట్టుపై పిడుగు పడటంతో అక్కడే ఉన్న 25 మేకలు మృతి చెందాయి. శ్రీశైలం ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. లక్షల్లో నష్టం వాటిల్లినట్లు బాధిత కాపరి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు. బాధిత కుటుంబ సభ్యులను పలువురు నేతలు పరామర్శించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశాలతో స్థానిక కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఓదార్చారు. వారిని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే చెప్పారని తెలిపారు.

మృతి చెందిన మేకలు

బాలికలు పోలీస్ చట్టాలను అవగాహన చేసుకోవాలి

-భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్

భూత్పూర్,ఆగష్టు 17,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం కిషోర బాలికల సంరక్షణ కోసం కొన్ని పోలీస్ చట్టాల్ని రపొందిం చిందని, ఇట్టి పోలీస్ చట్టాలను బాలికలు ఆవగాహన చేసుకుని సమాజంలో నిర్భయంగా జీవించాలని భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ బాలికలకు సూచించారు.శనివారం భూత్పూర్ పట్టణ శివారులో ఉన్న కస్తూరీభా బాలికల ఆశ్రమ పాఠశాలలో జిల్లా ఎస్పీ డి జానకి ఆదేశాల మేరకు సురక్షా పోలీస్ కళాబృందం,మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సంయుక్తంగా ఫ్రెండ్లీ పోలీస్,సురక్షా పోలీస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై చంద్రశేఖర్ ఆశ్రమ పాఠశాలలోని బాలికలనుద్దేశించి మాట్లాడుతూ బాలికలు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండా లని,మోసాలకు పాల్పడే వారు అధికంగా ఉన్నారని,వారు ఎక్కువగా మోసాలు చేసే అవకాశాలున్నందున ఎవరినీ నమ్మవద్దని సూచించారు. గిఫ్ట్‌లు, కానుకల పేరిట నమ్మబలికి సైబర్‌నేరాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని,నిరక్ష్యరాస్యులైన తల్లితండ్రులకు బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను గురించి వివరించాలని ఎస్సై చంద్రశేఖర్ బాలికలకు సూచించారు.బాల్య వివాహాలకు ఉపక్రమిస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098కి కాల్

బాలికలకు పోలీస్ చట్టాల గురించి వివరిస్తున్న భూత్పూర్ ఎస్సై చంద్రశేఖర్

చేయాలని,మాయమాటలు చెప్పి,చిన్నపిల్లలు, అమ్మాయిలు, యువత,మహిళలను ఎవరైన అక్రమ రవాణాకు పాల్పడితే వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఎవరైనా మోసాలు చేసేందుకు ప్రయత్నించినట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ నెంబర్ 1930కి కాల్ చేయాలని,ఇదే విధంగా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712659360కు కాల్ చేయాలని సూచించారు.ఈఅవగాహన కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు రాములు, జగదీష్, వరప్రసాద్, శ్రీనివాసులు,బాలికల ఆశ్రమ పాఠశాల ఎస్ఓ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా డాక్టర్ హత్యాచారం అమానుషం..

◆ డాక్టర్లకు రక్షణ కరువైంది : కల్వకుర్తి కమ్యూనిటీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం

కల్వకుర్తి, ఆగస్టు17 ప్రభాతవార్త: కలకత్తా ఆర్‌జీ కేఏర్ ఆసుపత్రిలో మహిళ వైద్యురాలిపై జరిగిన హత్య అత్యాచార ఘటన హేయమైన చర్య అని కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం పేర్కొన్నారు. శనివారం కలకత్త దుర్ఘటనపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు 24 గంటల ఓ పీ సేవలను నిలిపి వేషి నిరసన తెలిపారు. నిరసన కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో సూపరింటెండెంట్ శివరాం ఆధ్వర్యంలో వైద్యులు నర్సింగ్ సిబ్బంది పారామెడికల్ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున నిరసన చేస్తూ నినాదాలు చేశారు. నిందితులను వెంటనే ఊరితీయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఇండియన్ అసోసియేషన్ సూచిన విధంగా అన్ని ప్రైవేటు ఆసుపత్రిలో ఓపీ సేవలు నిలిపివేసినందుకు రోగులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రభుత్వాసుపత్రిలో నిరసన తెలిపారు. అనంతరం బయట రోగులకు మరియు అత్యవసర రోగులకు సేవలు అందిచామని పేర్కొన్నారు. డాక్టర్లకు రక్షణ కల్పించే విధంగా చట్టాలను తీసుకొని రావాలన్నారు.కార్యక్రమంలో డాక్టర్లు యశోదభాయి, విష్ణు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

నిరసన తెలుపుతున్న వైద్యులు

లింగాల ప్రభుత్వ ఆసుపత్రిలో నిరసన

లింగాల,ఆగష్టు17 ప్రభాతవార్త : కలకత్తాలో ఆర్జే మెడికల్ కాలేజీలో మహిళా డాక్టర్ దారుణహత్యకు నిరసనగా లింగాల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులు, సిబ్బంది శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వైద్య సిబ్బంది మాట్లాడారు. మహిళా డాక్టర్ దారుణహత్యకు కారకులైన నిందితులనువెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వైద్యాధికారులు డిమాండ్ చేశారు. విశ్రాంతి తీసుకునేందుకు వెళ్లిన వైద్యురాలిపై అత్యాచారం చేసి, హత్య చేయడం దారుణమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితురాలికి ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని వైద్యులు డిమాండ్ చేశారు. వైద్యనిపుణులకు ముఖ్యంగా మహిళలకు భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు ఇలాగే కొనసాగితే సురక్షితమైన వాతావరణంలో పని చేయడం కష్టమవుతుందని వైద్యులు తెలిపారు. డ్యూటీలో ఉన్న వైద్యురాళ్లకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అచ్చంపేట డిప్యూటి డిఎంహెచ్ఓ అశోక్‌ప్రసాద్, లింగాల వైద్యాధికారి శివశంకర్, శ్రీనివాస్ బిక్యులాల్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో నిరసన తెలుపుతున్న వైద్యాధికారులు, సిబ్బంది

కొత్త రుణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

రుణాలు పంపిణీ చేస్తున్న పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి

మహ్మదాబాద్,ఆగష్టు 17 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ అమలులో భాగంగా విడతల వారిగా మాఫీ అయిన లబ్ధిదారులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొత్త రుణాలు శనివారం దేశాయిపల్లి ఎక్స్‌రోడ్ పల్లవి ఆడిటోరియంలో పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని తెలిపారు. అనంతరం ఉమ్మడి గండీడ్ మండలానికి చెందిన 55 కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తహసిల్దార్లు తిరుపతయ్య, నాగలక్ష్మి, ఎంపిడిఓ దేవన్న, ఎంపిఓ నరెందర్‌రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ లక్ష్మినారాయణ, సహకార సంఘం పాలకవర్గ సభ్యులు, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాములు, మహ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కెఎం నారాయణ, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితెందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి శాంతిరంగ్య, మాజీ వైస్ ఎంపిపిరాధారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్‌రెడ్డి, నాయకులు కమతం రాజేందర్‌రెడ్డి, నరసింహారావు,సుంకిరెడ్డి,సతీష్‌రెడ్డి,రామ్‌లాల్,ముకుందం పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

స్టోర్ రూములను పరిశీలిస్తున్న వైద్యాధికారులు

లింగాల,ఆగష్టు17 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. శ్రీనివాసులు సూచించారు. శనివారం లింగాల మండల కేంద్రంలోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వంటగది, బాత్రూమ్‌లు, ఫోర్టరూమ్‌లను పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో మంచినీటి ట్యాంకులు, పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు వాడే టాయిలెట్లను కూడా ఎప్పటికప్పుడు శుభ్రపంచాలని అన్నారు. వంటలు వండేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని వంట సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వారి వెంట వైద్యాధికారులు శివశంకర్, ప్రశాంత్, అనిల్‌కుమార్, కస్తూర్భా గాంధీ హెచ్ఎం శారద పాల్గొన్నారు.

హరీష్‌రావువి అసత్య ఆరోపణలు

- సిగ్గుంటే రాజీనామా చేయాలి
- రైతులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన సీఎం
- రుణమాఫీ కాని రైతులకు కలెక్టరేట్లలో కౌంటర్ల ఏర్పాటు
- డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 17 ప్రభాతవార్త: రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ. 2 లక్షల రుణమాఫీ చేసి హామీని నెరవేర్చిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కుతుందని డిసిసి అధ్యక్షుడు, దేవ రకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 22,37,848 మంది రైతులఖాతాల్లో రూ.17,934 కోట్లు రుణమాఫీ కింద జమచేయడం జరిగిందన్నారు. సాంకేతిక కారణాల వల్ల కొంత మందికి రుణమాఫీ కాలేదని ఈ సమస్యలను పరిష్కరించి మిగిలిన వారందరికి రుణ మాఫీ చేస్తామన్నారు. రుణమాఫీ రాని రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ వర్తిస్తుందన్నారు. సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాని రైతుల కోసం కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రుణమాఫీపై కెటిఆర్,హరీష్‌రావు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. హరీష్‌రావుకు సిగ్గుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజీనామా చేస్తే సిద్దిపేటలో మళ్లీ ఎమ్మెల్యేగా గెలవరనే భయంతోనే వెనుకంజ వేస్తున్నారని విమర్శించారు. సీఎంపై కెటిఆర్ఎస్, హరీష్‌రావులు ఇష్టానుసారంగా మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, నాయకులు సిరాజ్ ఖాద్రి, లక్ష్మణ్ యాదవ్, నాగిరెడ్డి, ఫయాజ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

రేష్ బియ్యం పట్టివేత

అక్రమ రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు

కెటిదొడ్డి,ఆగష్టు 17 ప్రభాతవార్త : మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో తెల్లవారు జామున పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో గద్వాల నుంచి 28 క్వింటాళ్ల రేషన్ బియ్యం లోడుతో రాయిచూరుకు తరలిస్తుండగా నందిన్నె చెక్‌పోస్టు దగ్గర పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి డ్రైవర్ షరీఫ్, వీరేంద్ర, రవిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రాష్ట్ర స్థాయి సీనియర్ ఫుట్‌బాల్ పోటీలకు జడ్చర్ల విద్యార్థులు

**జడ్చర్ల ఆగస్టు17,ప్రభాతవార్తఃఃః

నెట్టెంపాడు ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందిస్తాం

● ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

గద్వాల,ఆగష్టు17, ప్రభాతవార్త: నెట్టెంపాడు ప్రాజెక్టు ద్వారా 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తాము అని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.గద్వాల నియోజకవర్గంలోని ఇరిగేషన్ కు సంబంధించి ర్యాలం పాడు రిజర్వాయర్‌లో నాలుగు టిఎంసిల నీటిని నిలువ ఉంచేందుకు అవకాశం ఉన్న కొన్ని సమస్యలను నిలుప లేన పోతున్నామన్నారు. రిజర్వాయర్ నీటి సామర్థ్యం నాలుగు టిఎంసిలు ఉన్నప్పటికీ ఈ రిజర్వాయర్‌కు 700 మీటర్ల పొడవునా లీకేజీలు రావడంతో ఒక్కటిన్నర టీఎంసీ మాత్రమే నీటిని నిలువ చేసుకుంటున్నామని అన్నారు. ఈ రిజర్వాయర్ కు లీకేజీలను అరికట్టకపోతే ప్రమాదం ఏర్పడవచ్చునని అన్నారు. ఇప్పటికే ఇట్టి విషయంపై ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో టెక్నికల్ అధికారులు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారుడు కూడా రావ డం జరిగిందన్నారు. ర్యాలంపాడు రిజర్వాయర్ ప్రస్తుతం ఉన్న నాలుగు టిఎంసిల నుంచి 10 టిఎంసిలు నీటి నిల్వ ఉంచేందుకు చర్యలు చేపట్టాలని గద్వాల శాసనసభ సభ్యులు కోరినట్లు మంత్రి జూపల్లి తెలిపారు. గట్టు ఎత్తిపోతల పథకం కేవలం రెండు టీఎంసీలకే పరిమితం కాకుండా 20 నుంచి 25 టీఎంసీల నీటి సామర్థ్యం పెంచేందుకు ఆలోచన చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గట్టు ఎత్తిపోతల పథకం 25 టీఎంసీలు పెంచడం వల్ల ఈ ప్రాంతంలో నెట్టెంపాడు ప్రాజెక్టు కింద ఈ ప్రాజెక్టు కింద సుమారు ఒక లక్ష 70 వేల ఎకరాలనకు సాగునీరు అందించేందుకు సులువుగా ఉంటుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జూరాల ప్రాజెక్టు కు కూడా నీటి నిలువను తక్కువగా ఉన్నప్పుడు పైన ఉన్న కర్ణాటక రాష్ట్రంతో మాట్లాడి నీటిని తెచ్చుకున్న సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఈ ప్రాజెక్టుల

విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

సామర్థ్యాలు పెంచడం వల్ల నెట్టెంపాడు ప్రాజెక్టు కింద ఉన్న నీటి సమస్య మంచినీటి సమస్య పూర్తిగా తీరుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, మాజీ ఎంపిపిలు సత్యారెడ్డి, సుదర్శన్ రెడ్డి, రాజా రెడ్డి, మాజీ చైర్మన్ లు గడ్డం కృష్ణరెడ్డి, వేణుగోపాల్, రామన్ గౌడ్, పటేల్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులబారి నుంచి కాపాడాలి

● పారిశుధ్య చర్యలు, ఫాగింగ్ చేపట్టాలి

● కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 17, ప్రభాతవార్త: సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడాలని, పెద్ద ఎత్తున వార్డుల్లో ఫాగింగ్,పారిశుధ్య చర్యలు చేపట్టాలని మహబూబ్‌నగర్ కలక్టర్ విజయేంద్ర బోయి ఆదేశించారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని బీకే రెడ్డి కాలనీ,మర్లు, క్రిస్టియ న్‌పల్లి,పాల్‌సాబ్ గుట్ట తదితర వార్డుల్లో ఆమె పర్యటించారు. ప్రజలు దోమల బారి నుంచి పడ కుండా కాపాడాలని సూచించారు. ఫాగింగ్ ఏమేరకు చేపడుతున్నారని క్షేత్ర స్థాయిలో పర్య వేక్షించారు. ఎన్ని ఫాగింగ్ మిషన్లు ఉన్నాయి, ఎన్ని పని చేస్తున్నాయని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ లాంటి వ్యాధుల బారి నుంచి కాపాడాలని నిత్యం ఫాగింగ్ చేయట్టాలని ఆదేశించారు. ఫాగింగ్ మిషన్లు తక్కువ ఉంటే వెంటనే తెప్పించాలని ఆదేశించారు. అన్ని ఫాగింగ్ మిషన్లు వినియోగంలోకి తీసుకు రావాలన్నారు. ఆమె వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తితోనే ముక్తి లభిస్తోంది : ఎమ్మెల్యే

గిరిజనుల ఆరాధ్యదైవమైన మున్నసాథ్ మహారాజ్ బోగ్ పండుగలో ఎమ్మెల్యే

వెల్దండ, ఆగస్టు 17 ప్రభాతవార్త: భక్తితోనే ముక్తి లభిస్తోందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని సిలోనిబావితాండలో గిరిజనుల ఆరాధ్యదైవమైన మున్నసాథ్ మహారాజ్ బోగ్ పండుగలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజనులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. దీంతో ఎమ్మెల్యే గిరిజనుల వేషాధారణలో బోనం ఎత్తుకొని స్వామి వారికి నైవేధ్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కృషితో ప్రతి తాండ నుంచి గ్రామ పంచాయతీలకు అనుసంధానంగా బీటీ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. సీఎం సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానన్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి వర ప్రసాద్‌రెడ్డి, నాయకులు సంజీవ్ కుమార్‌యాదవ్,మాజీ సర్పంచ్ మంగ్లిశాక్యనాయక్, మణిపాల్‌నాయక్, కాడూరాంనాయక్, లక్ష్మణ్‌నాయక్,అలీ,రమేష్‌నాయక్, కిరణ్,వినోద్, హన్మంతు, గోపాల్, మున్య, సురేష్, వెంకటేష్, లచ్చిరాం తదితరులు ఉన్నారు.

ఈ నెల 24,25 తేదీలలో రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు

● మహబూబ్‌నగర్ బాస్కెట్‌బాల్ అధ్యక్షుడు జాకీర్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 17 ప్రభాతవార్త : ఈనెల 24,25 తేదీలలో మహబూబ్‌నగర్ జిల్లా స్టేడియం మైదానంలో రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు మహబూబ్‌నగర్ బాస్కెట్ బాల్ అధ్యక్షుడు మక్బుద్దిన్ జాకీర్ శనివారం స్టేడియం మైదానంలో నిర్వహించిన సమావేశంలో తెలిపారు. ఈ టోర్నీలో రాష్ట్ర వ్యాప్తంగా 17 జిల్లాల బాల బాలికలు జట్లు పాల్గొం టారని పేర్కొన్నారు.ఈ టోర్నీలో సుమారు 500ల మంది క్రీడాకారులు రెఫ్రీలు హాజరవుతారని తెలిపారు. మ్యాచులు ఇండోర్ స్టేడియం అవుట్ డోర్ స్టేడియంలో ఫ్లెట్ లైట్లు మధ్య టోర్నీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా బాల బాలికల జట్లకు ఎంపికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా బాస్కెట్ బాల్ అధ్య క్షుడు భాస్కర్, ప్రధాన కార్యదర్శి నసరుల్లా హైదర్, ఉపాధ్యక్షుడు శుభాంజీ, పాట్రన్ మీరు అక్షద్‌అలీ, సహాయక కార్యదర్శి మహ్మద్ ఇలియాస్, ఈసి సభ్యుడు మహ్మద్ ఖలీల్ పాల్గొన్నారు.

వార్డు ప్రజలందరికి భగీరథ నీళ్లు అందిస్తాం

కౌన్సిలర్ కరుణ బొరెల్లి మహేష్

వార్డులో సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం

కొల్లాపూర్,ఆగష్టు 17 ప్రభాతవార్త : కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో మిషన్ భగగీరథ నీళ్లు రాని ఇండ్లను మున్సిపల్ ఏఈ హేమలతతో కలిసి కౌన్సిలర్ కరుణ, కాంగ్రెస్ నాయకులు బొరెల్లి మహేష్ పరిశీలించారు. వార్డు ప్రజలందరికి మిషన్ భగగీరథ నీళ్లు వచ్చేలా, నల్లా కనెక్షన్లు, పైప్‌లైన్లలో ఏవైనా రిపేర్లు ఉన్న వెంటనే చేయాలని తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఏఈ హేమలత దృష్టికి బొరెల్లి మహేష్ తీసుకెళ్లారు. అభివృద్ధిలో భాగంగా నూతనంగా నిర్మించే సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి ఎస్టిమేషన్ కోసం కొలతలను మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు తీసుకోవడం జరిగింది. మంత్రి జూపల్లి కృష్ణారావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మేకల రమ్య నాగరాజు సహాయ సహకారా లతో కొల్లాపూర్ మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చూడుతున్నామని కొల్లాపూర్ మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుకుందామని ఈ సందర్భంగా వారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది, వాటర్‌లైన్‌మెన్‌లు, వార్డు ప్రజలు ఉన్నారు.

మహిళా వైద్యురాలిపై అత్యాచారాన్ని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

లింగాల,ఆగష్టు 17 ప్రభాతవార్త : కలకత్తాలో మహిళా వైద్యురాలిపై అత్యాచారాన్ని నిరసిస్తూ లింగాల మండల కేంద్రంలోని పురవీధుల గుండా ప్రభుత్వ ప్రైవేట్ డాక్టర్లు, యువకులు, గ్రామస్తులు ఐక్యతతో శనివారం కొవ్వొత్తుల ర్యాలలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అత్యాచారానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జూనియర్ వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసిన వారిని వెంటనే చట్ట ప్రకారం శిక్షించడంతో పాటు సంబంధించిన కళాశాల ప్రిన్సిపాల్,సిబ్బందిపై చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ డాక్టర్లు చెంచటి శివ, పూజారి వెంకటయ్య, రాజు, బాలస్వామి, రామకృష్ణ, జెసిబి శ్రీను, వినోద్ పాల్గొన్నారు.

విజయవంతమైన బిజినేపల్లి బంద్

హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

బిజినేపల్లి,ఆగష్టు 17 ప్రభాతవార్త: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ప్రపంచాన్ని కదిలించేందుకు హిందూ సమాజమంతా చైతన్యం కావాల్సిన సమయం ఆసన్న మైందని మాజీ సర్పంచ్ అంతటి రాజేందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో వ్యాపారులు, దుకాణదారులు, హోటళ్లు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించాయి. భారీ ర్యాలీ అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమా వేశంలో పలువురు హిందూ సంఘాల ఐక్యవేదిక సభ్యులు మాట్లాడుతూ పొరుగున ఉన్న బంగ్లాదేశ్ దుస్థితి చూస్తుంటే భారత్ భవిష్యత్తు కనిపిస్తోందని భారత్‌లో పెరుగుతున్న మైనార్టీల జనాభా బంగ్లాదేశ్ సంకేతాలను మనముందు ఉంచు తోందని అన్నారు. ఇక్కడి రాజకీయ అవసరాల నిమిత్తం ఓటు బ్యాంకు రాజకీయాలను కాపాడుకునే క్రమంలో నేతలంతా మైనా ర్టీలకు మద్దతు ఇవ్వడంలో చాలా బిజీగా ఉన్నారని విమర్శిం

ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ ఐక్యవేదిక సభ్యులు

నిరసన తెలుపుతున్న హిందూ సంఘాల ఐక్యవేదిక సభ్యులు

చారు.బంగ్లాదేశ్ వ్యాప్తంగా కులాలు ప్రాంతాలకు అతీతంగా హిందువు అన్న వారిని గుర్తించి పిల్లలు, పెద్దలు, మహిళలు, వృద్ధులు అనే బేధం లేకుండా విచక్షణారహితంగా దాడులకు గురికావడం బాధకరమన్నారు. రిజర్వేషన్ల ముసుగులో సాగు తున్న ఆందోళన హిందువులకు గొడ్డలిపెట్టుగా మారిందని, భయానక పరిస్థితులు సృష్టించి హిందువులను భయానక పరిస్థితులు సృష్టించి హిందువులను బంగ్లాదేశ్ నుంచి తరిమేసే కుట్ర సాగుతోందని విమర్శించారు. అతివాద జిహాదీ శక్తులు అక్కడి మైనార్టీ వర్గమైన హిందూ సమాజంపై పెద్ద ఎత్తున విరుచుకుపడేందుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో పులెందర్‌రెడ్డి,రఘుబాబు, భూషయ్య, నారాయణచారి, నరెందర్‌రెడ్డి, శ్రీనివాసులు, కావలలి నిరంజన్, శివలింగం, శ్రీకాంత్, రవిసాగర్, వెంకన్న, లక్ష్మినారాయణ, జానకిరాములు, పర్వతాలు, శేఖర్, హిందూ సంఘాల ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

రేషన్‌బియ్యం పట్టివేత

చిన్నచింతకుంట,ఆగష్టు 17 ప్రభాతవార్త : ఉమ్మడి మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో అక్రమంగా తరలించేం దుకు సిద్ధంగా ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై శేఖర్ తెలిపారు. గ్రామంలో రేషన్ బియ్యం ఉన్న కుటుంబాల వద్ద మదనపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎరుకలి రామచంద్రి గ్రామంలో తిరుగుతూ తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకునేందుకు గాను గ్రామంలో రహస్యంగా 25 బస్తాలలో సుమారు 10 క్వింటాల బియ్యాన్ని ఉంచిన సమచారం రాగా పోలీసులు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని సివిల్ సప్లై అధికారి ఆదిత్యగౌడ్ రేషన్ బియ్యాన్ని పరిశీలించగా రేషన్ బియ్యం అని ధృవపీకరించి ఫిర్యాదు చేయగా ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గ్రామాలలో రేషన్ బియ్యం దందా యదేచ్ఛగా కొనసాగు తుంది.రేషన్ బియ్యం తరలింపుపైరెవెన్యూ, పోలీస్ అధికా రులు దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

శిశుమందిర్‌లో రక్షాబంధన్ వేడుకలు

మక్తల్,ఆగష్టు 17 ప్రభాతవార్త : పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శనివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యా ర్థినీ, విద్యార్థులు ఒకరికొకరు రాఖీలను కడుతూ శుభాకాం క్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ప్రబంధకారిని సభ్యులు రఘుప్రసన్నభట్, కొండావిజయ్‌కుమార్, ప్రధానా చార్యులు కుర్మయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, ఆశప్ప పాల్గొన్నారు.

రక్షాబంధన్ వేడుకలు జరుపుకుంటున్న విద్యార్థులు

హిందువులపై హింసను ఆపాలి

● హిందూ దేవాలయాలకు రక్షణ కల్పించాలి

● బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ నిరసన

● పాలమూరు హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ ఐక్యవేదిక సభ్యులు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు17, ప్రభాతవార్తః భారతదేశ పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడు లను నిరసిస్తూ శనివారం మహబూబ్‌నగర్ పట్టణం బంద్ నిర్వ హించారు. పాలమూరు హిందూ ఐక్య వేదిక పిలుపు మేరకు ఉదయం నుంచే స్వచ్ఛందంగా బంద్ పాటించారు. దుకాణాలు, షాప్‌లు బంద్ చేసి అన్ని వర్గాలు బంద్‌కు మద్దతు పలికాయి. హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహిం చారు. బంగ్లా దేశ్‌లో హిందూ దేవాలనయాలకు రక్షణ కల్పించాలి, హిందువులను రక్షించాలి, సేవ్ హిందూస్ ఇన్ బంగ్లాదేశ్ అంటూ నినాదాలు చేశారు.ఉదయం నుంచి స్వచ్ఛందంగా బంద్ పాటించ డంతో పట్టణం నిర్మానుషంగా మారింది. హిందువులకు రక్షణ కల్పించాలంటూ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి తెలంగాణ చౌరస్తాకు చేరుకున్నారు. అక్కడే నినాదాలు చేస్తూ నిరసన తెలి పారు. అనంతరం ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. కలెక్టర్ విజ యేంద్రబోయికి వినతిపత్రం అందజేశారు.

మంత్రికి నిరసన సెగ

(మొదటి పేజీ తరువాయి)

నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి వెళ్తున్న సందర్భంగా గద్వాలలో మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత వర్గీయులు అడ్డుకు న్నారు. ఈ సందర్భంగా కొద్దిసేపు పట్టణంలో ఉద్రిక్తత నెలకొ న్నది. ఇరువర్గాలు మధ్య వాగ్వివాదం చోటు చేసుకున్నది. కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేరికను నియోజ కర్గ ఇన్‌చార్జి సరిత వ్యతిరేకిస్తూ వస్తున్నారు. ఈక్రమంలో మంత్రి జూపల్లి కాన్వాయ్‌ని ఆమె అనుచరులు అడ్డుకోవడంతో సరిత, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మధ్య సయోధ్య కుదిర్చేందుకు మంత్రి ఆమె ఇంటికి బయల్దేరారు. కానీ అందుకు అంగీకరించని బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మధ్యలోనే కారు దిగి వెళ్లిపోయారు. పరిస్థితిని గమనించిన మంత్రిజూపల్లి సమయస్ఫూర్తిగా వ్యవహ రించి గొడవ సర్దుమనిగేలా చూశారు. జూపల్లి ఒక్కరే సరిత ఇంటికి బయలుదేరి వెళ్లారు. చర్చలు జరిపి వారిని తన వెంట

మంత్రి జూపల్లి కాన్వాయిని అడ్డుకున్న మాజీ జడ్పి చైర్మన్ సరిత అనుచరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

ప్రాజెక్టుల బాట కార్యక్రమానికి తీసుకెళ్లారు. దీంతో గొడవ సర్దు మనిగింది. మంత్రి వెంట ఇరిగేషన్ శాఖ సిఎం సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఎస్ఈ శ్రీధర్, ఈఈ రహీముద్దీన్ ఉన్నారు.

మంత్రి జూపల్లి కాన్వాయిని అడ్డుకుంటున్న మాజీ జడ్పి చైర్మన్ సరిత అనుచరులు, కాంగ్రెస్ నాయకులు

అకృత్యం..అమానవీయం

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు, ఐఎంఏ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

జడ్చర్లలో : కోల్‌కత్తా వైద్య విద్యార్థినిపై అమానుష ఘటనను నిరసిస్తూ జడ్చర్లలోనూ ర్యాలీ నిర్వహించారు. ఇండియన్ మెడి కల్ అసోసియేషన్ జడ్చర్ల బ్రాంచ్ ఆధ్వర్యంలో వైద్యులు, మెడి కల్ స్టోర్ నిర్వాహకులు, ల్యాబ్ టెక్నిషియన్లు., వివిధ స్థాయి ల్లోని వైద్య సిబ్బంది, మెడికల్ విద్యార్థులు భారీ ఎత్తున ర్యాలీ చేపట్టి నినాదాలు చేశారు. దోషులను శిక్షించాలి, వీ వాంట్ జస్టిస్, వైద్యులకు రక్షణ కల్పించాలంటూ నినాదాలు చేశారు. అనంతరం జడ్చర్ల సిగ్నల్ గడ్డ వద్ద నిరసన తెలిపారు.

మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

మహిళలకు అభయం ఇచ్చే కాంగ్రెస్ పార్టీకి మీరు కూడా అండగా ఉండాలని ఆయన లబ్దిదారులను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, కౌన్సిలర్లు జలీల్, పాషా, జాజిమొగ్గ నర్సింహులు, మోతిలాల్, మునీర్, ముస్తాక్, నాయకులు సిజె బెనహర్, లీడర్ రఘు, అబ్దుల్లా, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

నివాకులర్పిస్తున్న దృశ్యం

మక్తల్,ఆగష్టు 17 ప్రభాతవార్త : మక్తల్ మండలం ముష్టిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బెల్లం శ్రీనివాస్ తండ్రి బెల్లం హన్మంతు శనివారం ఆనారోగ్యానికి గురై మృతి చెందారు. విషయం తెలుసుకున్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గ్రామానికి చేరుకుని, బెల్లం హన్మంతు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, మహిపాల్‌రెడ్డి ఉన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజజేత

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

మక్తల్,ఆగష్టు 17 ప్రభాతవార్త : నియోజకవర్గంలోని నర్వ మండల కేంద్రానికి చెందిన శారద ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించు కున్నారు. ఈ విషయాన్ని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయనిధిద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. శనివారం శారద కుటుం బీకులకు రూ.18 వేల విలువగల చెక్కు అందజేశారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు గణేష్, రవికుమార్ పాల్గొన్నారు.

ఘనంగా రక్షాబంధన్

కోయిల్‌కొండ,ఆగష్టు 17 ప్రభాతవార్త: మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మండల బిజెపి నేతలు మండల మాజీ బిజెపి అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఒకరికొకరు రాఖీ కట్టుకుని సోదరభావాన్ని పంచుకున్నారు. నేతలు సైతం ఒకరికొకరు రాఖీలు కట్టుకుని సోదర భావంతో ఆప్యాయతను పంచుకున్నారు.మండలంలోని పారుపల్లి గ్రామంలో గల శ్వేతా విద్యామందిర్ పాఠశాలల విద్యార్థులు రాఖీ పండుగ అక్షరాల ఆకారంలో కూర్చుని పండగ ప్రాధాన్యతను తెలిపారు.